మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 16 జూలై 2024 పేజీలు 8


# పాలమూరుకు కేసీఆర్ అన్యాయం

- నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారు
- దమ్ముంటే అసెంబ్లీలో మాట్లాడండి
- కెసిఆర్ పై కోమటిరెడ్డి ఫైర్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** రాజకీయ బిక్ష పెట్టిన పాలమూరుకు టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ తీవ్ర అన్యాయం చేశారని ఆర్అండ్‌బి శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విమర్శించారు. జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో 118 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రహదారి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆయన జడ్చర్ల కేంద్రంలోని ప్రేమ రంగా గార్డెన్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కరీంనగర్లో ఓడిపోతానని తెలిసి మహబూబ్నగర్ పార్లమెంటు స్థానాలు నుంచి పోటీ చేసినప్పుడు తెలంగాణ వాదాన్ని గెలిపించడంలో భాగంగా పాలమూరు ప్రజలు కేసిఆర్‌కు రాజకీయ బిక్ష పెట్టారని గుర్తు చేశారు. అయినప్పటికీ అదంతా మరిచిపోయి కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇచ్చినంత ప్రాధాన్యత పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఓ తలా తోక లేని ప్రాజెక్టు అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కన్నా ముందు పనులు చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో నిర్మించి చేపట్టిన ప్రాజెక్టుల ద్వారా మాజీ సీఎం జగన్ నీళ్లు తీసుకెళ్లారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులను పట్టించుకోని టిఆర్ఎస్ శ్రేణులు నిరుద్యోగులను రెచ్చగొట్టడమే నేడు పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. విద్యుత్ అక్రమాలపై విచారణకు రాకుండా తప్పించుకు తిరుగుతూ ప్రెస్ మీట్ లలో అడ్డగోలుగా మాట్లాడడం కాదని, చేతనైతే అసెంబ్లీకి వచ్చి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. పార్టీలు ఏవైనా కలుపుకొని

2లో

# రైతుల పంట పొలాలను సందర్శించిన కలెక్టర్





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మండలంపరిధి లోని దేశిఇటిక్యాల గ్రామ పరిధిలో ఉన్న పంట పొలాల్లో వేసిన పత్తి, వరి పంటల సాగు చేస్తున్నా రైతులు నాగయ్య, రాములు, శేఖర్ రెడ్డిలతో సోమవారం కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడి పంటలను పరిశీలించారు. రైతులకు ఎన్ని ఎకరాల పొలంలో ఏ పంటలను సాగు చేస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంటలకు కావలసిన సాగునీటి సరఫరా, ఎరువులు, విత్తనాల పేర్ల వివరాలను కనుక్కున్నారు. గ్రామంలో మండలంలో ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీనివాస, ఆగ్రో గ్రోమోర్ విత్తనాల దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తనాల, యూరియా స్టాక్ రిజిస్టర్లను రైతుల వారిగా విక్రయించిన విత్తనాలు యూరియా రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ఎక్కువగా వినియోగించే యూకే పత్తి రకం విత్తనాలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు స్టాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ డివిజనల్ వ్యవసాయ అధికారి రమేష్ బాబు, నాగర్ కర్నూల్ మండల వ్యవసాయ అధికారి నర్మద కలెక్టర్ వెంట ఉన్నారు.

# వర్షాల పట్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలి



- ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి - ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్ నుండి జిల్లా అధికారులతో పాటు వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు , మున్సిపల్ కమిషనర్లతో ఎడతెరపి లేని వర్షాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పరిస్థితుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురిస్తున్నాయని, రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినందున ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనిసూచించారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో పాతబడిన మిద్దెలు ఉండి శిధిలావస్థకు చేరుకొని ఉంటే ఎలాంటి వాటిని గుర్తించి వెంటనే అందులో నుంచి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. మురుగు కాలువలు అన్ని శుభ్రం చేయించాలని ఎక్కడ కాలువలు నిండిపోయి ఓవర్ఫ్లో కాకుండా చూసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా పంట నష్టం జరిగితే వెంటనే నివేదిక సిద్ధం చేసి పంపించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని, పాతబడి కుంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఉంటే వెంటనే మార్చాలని, వైర్లు కిందికి వేలాడకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా పెద్ద సమస్య ఉత్పన్నం అయితే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపి డిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# వనమహోత్సవ లక్ష్యాలను వందశాతం సాధించాలి

- జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కేటాయించిన వన మహోత్సవ లక్ష్యాలను వంద శాంతం సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భావితరాల మనుగడకు మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పచ్చదనం పెంపొందించడం కోసం ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా 15 లక్షల మొక్కలు నాటేందుకు జోగులాంబ గద్వాల్ జిల్లాకు లక్ష్యంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రామలకు 2.8 లక్షల మొక్కలను ఇప్పటికే పంపిణి చేయాడం జరిగిందని, అన్ని గ్రామ మండల స్థాయిలో ఎం.పి.డి.ఓ లు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 35 శాతం మొక్కలు నాటడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జులై, ఆగస్టు మాసాలలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, ఈ రెండు నెలలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సాధించే విధంగా మొక్కలు నాటి అట్టి మొక్కలను సంరక్షించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు భాద్యతగా మొక్కలు నాటలన్నారు. ఆలోచన బాగున్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని, నాటిన ప్రతి మొక్కను ఎంతో భాద్యతతో సంరక్షించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగ రావు , జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరుకు కేసీఆర్ అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే నాలుగేళ్లలో పాలమూరు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రత్యేకంగా రహదారులకు తన శాఖ నిధులు విడుదల చేసి పాలమూరును అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్రం నుండి సహకరిస్తున్న రోడ్లు రహదారుల మంత్రి నితిన్ గడ్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆయా మండలాలలో రోడ్లకు కోసం రోడ్లు రహదారుల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నియోజకవర్గానికి 118 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులను తీసుకొచ్చి జడ్చర్ల నియోజకవర్గం అందరికీ ఆదర్శవంతంగా ఉండేలా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ సమావేశములో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించిన అంగన్వాడీ టీచర్లు ఆయాలు

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు




**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు తమకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని పెన్షన్ 5000 చెల్లించాలని జీవో నెంబర్ 10 రద్దు చేయాలని సోమవారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే లేకపోవడంతో కార్యాలయం సిబ్బంది కివినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఐద్వా జిల్లా కార్యదర్శి గీత అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ సుచిత్ర రజియా విజయలక్ష్మి వెంకటమ్మ సువర్ణ వసంత ప్రభావతి కృష్ణవేణి అంజనమ్మ సుగుణమ్మ కృష్ణవేణి అలివేల కౌసల్య భారతి అనురాధ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భద్రు నాయక్ జన్మదిన కార్యక్రమం

### - హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భద్రు నాయక్ జన్మదినం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం బాలానగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి రోడ్లు భవనాల శాఖ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సంతోషమే మా సంతోషమని వారి శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తామని కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి, ఎమ్మెల్యేలు భద్రు నాయక్ ను ఆశీర్వదించారు.

## మరికల్‌లో టీబీ నివారణ పరీక్షలు



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ, టీబీ నివారణ అధికారి డాక్టర్ ఎండి రఫీక్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చంద్ర ఆధ్వర్యంలో ఆక్టీవ్ కేస్ ఫైండింగ్ క్యాంపును చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో నిర్వహించారు. ఈ క్యాంపులో మొత్తం169 మందికి ఎక్స్ రే తీశారు. అదేవిధంగా 29 మందికి కళ్లె పరీక్షలు చేశారు అని డాక్టర్ శ్రీజ ఎంఎల్ హెచ్ పీ శ్రీనివాస్.నోడల్ పర్సన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొందు మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు ఎం నర్సిరెడ్డి రామ్మోహన్ శర్మ దామోదర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ శివకుమార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహులు,యూసుఫ్ వైద్య సిబ్బంది విజయ సూపర్వైజర్ శరభ లింగం హెల్త్ అసిస్టెంట్ ఎం బాలరాజ్ ఎస్ టీ ఎల్ ఎస్ రాజు ఎన్ టి ఎస్ వినోద్ ల్యాబ్ టెక్నీషియన్ స్థానిక ఏఎన్ఎం ఇందిర మల్లేష్ కృష్ణ ఎక్స్ రే టెక్నీషియన్ ఆశా కార్యకర్తలు ప్రమీల, నిర్మలఅంజమ్మ ,రాజేశ్వరి, భాగ్యమ్మ, మణెమ్మ పాల్గొన్నారు.

# డీసీఎం... ఆర్టీసీ బస్సు ఢీ

## - అర్ధరాత్రి దుర్ఘటన, బస్సు దగ్ధం - 15 మందికి గాయాలు









**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్సు డీసీఎం ఢీకొన్న దుర్ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జడ్చర్ల పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి ధర్మవరం వెళ్తున్న ఏపీఎస్ఆర్టీసీ కి చెందిన బస్సు ప్రమాదానికి గురి అయింది. జడ్చర్ల సమీపంలోని బూరెడ్డిపల్లి వద్ద యూటర్న్ తీసుకుంటున్న డీసీఎంను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. బస్సులో మొత్తం 36 మంది ఉండగా 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన నుండి తేరుకున్న ప్రయాణికులు అప్రమత్త పై కిందికి దిగిపోయారు. అంతలోనే బస్సులో మంటలు చెలరేగాయి. అప్పటికే ప్రయాణికులు కిందికి దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. చూస్తుండగానే బస్సు పూర్తిగా కాలిపోయింది. అనంతపురం జిల్లాకు చెందిన లక్ష్మీదేవి, సంజీవ, సునీల్, గాయత్రి, హైదరాబాద్‌కు చెందిన మోహన్, మైథిలి, హీరాలాల్, అర్చన, నంద్యాలకు చెందిన కార్తీక్, దస్తగిరితో పాటు పలువురు గాయపడ్డ వారిని మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వారి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## బచ్ పన్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి : విద్యార్థి సంఘాల అధ్వర్యంలో ధర్నా



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో ఉన్న బచ్ పన్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్ అన్నారు. సోమవారం పిడిఎస్ యు, ఎస్ ఎఫ్ ఐ, విద్యార్థి సంఘాల అధ్వర్యంలో స్కూల్ వద్ద ధర్నా కు దిగారు, ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుమీద అనుమతి తీసుకొని బచ్ పన్ స్కూల్ బోర్డు ఏర్పాటు చేసుకొని విద్యాసంస్థ ను నడుపుతున్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తూ విద్యార్థుల వద్ద వేలకు, వేలు ఫీజులు వసూలు చేస్తూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నారని సంతోష్ మండిపడ్డారు, విద్యాశాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో ఆడింది ఆట పాడింది పాటగా వ్యవరిస్తున్నారని పేర్కొన్నారు, కల్వకుర్తి పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పున: పరిశీలన చేయాలని కోరారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి బచ్ పన్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు, ఈ విషయంపై చరవాణిలో ఎంఈఓ బాసు నాయక్ ఫిర్యాదు చేసినట్లు సంతోష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మతి, అర్జున్, నితిన్, పవన్ తదితరులు ఉన్నారు.

## ఎస్.డి.ఎం లా కళాశాలల్లో కొత్త క్రిమినల్ లా గురించి అవగాహన సదస్సు

### - ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వర్లు



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఎస్.డి.ఎం లా కళాశాలల్లో కొత్త క్రిమినల్ చట్టాల గురించి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ (లీగల్ బ్యూరో) యుజీసీ , రాంప్రసాద్, ఛైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆఫ్ లా, పాలమూరు విశ్వవిద్యాలయం వారు ముఖ్య అతిథులుగా హాజరై కొత్త క్రిమినల్ చట్టాల గురించి లా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాలలో ఉండే విద్యార్థులను కళాశాలలో సౌకర్యాలను అన్నిటిని పరిశీలించి, చాలా అద్భుతంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో కాలేజీ కి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా మీరు కష్టపడాలి, వచ్చే విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె. భాస్కర్,సెక్రటరీ ఆఫ్ ఎస్.డి.ఎం లా కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



### - ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
### - మురుగు కాలువలను శుభ్రం చేసి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలి
### - అధికారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాలు

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండి తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన ఫోన్లో మాట్లాడుతూ వర్షాలపై తగు సూచనలు, సలహాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రానున్న మరో మూడు, నాలుగు రోజుల్లో సైతం వర్షాలు పడే అవకాశం ఉందని ఎక్కడ కూడా ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామాలు, మున్సిపాలిటీలలో పాత ఇండ్లల్లో, మట్టి మిద్దెలలో నివాసం ఉంటున్న వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మురుగు కాలువలు శుభ్రం చేయించాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా గట్టి చర్యలు తీసుకోవడంతో పాటు ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు అంటు రోగాల బారినపడకుండా గ్రామాలు, పట్టణాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా విద్యుత్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని , ఎక్కడైనా ఎలాంటి సమస్యలు తలెత్తిన తనతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ఆలయాలను దర్శించుకున్న ఉత్తరప్రదేశ్ మంత్రి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఉత్తర ప్రదేశ్ మంత్రి ప్రతాప్ సింగ్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని అమ్మవారి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈ ఓ పురేందర్ కుమార్ తో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయాల విశిష్టతల గురించి అర్చకులు వారికి వివరించారు. ఆలయాలను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలు అష్టదశ శక్తి పీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శాసనసభ్యులు గుంతకల్ గుమ్మనూరు జయరాం, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి మండలి శాసనసభ్యులు మధుసూదన్ నాయుడు తదితరులు అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ ఈవో సురేందర్ కుమార్ స్వాగతం పలికారు. అమ్మవారి స్వామి వారి ఆలయంలో శాసనసభ్యులు ప్రత్యేక పూజలు చేశారు ఆలయాల విశేషాలు గురించి వీరికి ఆలయ అర్చకులు వివరించారు.

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే




**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి యాంకీ గ్రామంలో సోమవారం రోజు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదగా విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సు సర్వీసు ను పచ్చ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఆత్మకూరు నుండి అమరచింత మరియు నాగల్ కడ్మూర్, నాగిరెడ్డిపల్లి, యాంకి, నర్వ మీదగా రాయికోడు గ్రామాల స్కూల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను గ్రహించి ఈ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల కోరిక మేరకు స్వయంగా కొద్ది దూరం ఆర్టిసి బస్సును నడపడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, బీసీసీ జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి జిల్లా కమిటీ నాయకులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, వివేకవర్ధన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బీసం రవికుమార్, నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు యాంకీ గ్రామస్తులు పాల్గొన్నారు.

### తొలి ఏకాదశినీ పురస్కరించుకొని దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు ఉమామహేశ్వర దేవస్థాన పాలక మండలి చైర్మన్ బీరం మాధవరెడ్డి



**అచ్చంపేట అర్బన్ :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉమామహేశ్వర దేవస్థానం శ్రీశైల ఉత్తర ద్వారం నందు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేసి స్వామి వార్లను దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఉమామహేశ్వర దేవస్థాన పాలక మండలి చైర్మన్ భీరం మాధవ రెడ్డి తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు సోమవారం దేవస్థానాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు దేవస్థానం దగ్గరికి అచ్చంపేట నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని తెలిపారు కొండపైకి కేవలం ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తూ ప్రైవేట్ వాహనాలను కొండ కింది భాగంలో పార్కింగ్ దగ్గరికే అనుమతి ఇస్తామన్నారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం.యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ దేవస్థాన సిబ్బంది సతీష్. లక్ష్మయ్య. రవి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలే సకల జీవకోటికి ప్రాణాధారం ఎంపీడీవో జానయ్య



**కృష్ణ మేజర్ న్యూస్ :** మొక్కలే సకల జీవకోటికి ప్రాణాధారమని ఎంపీడీవో జానయ్య అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని గుడేబల్లూర్ గ్రామస్తులకు ఎంపీడీవో పలు రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములై పంపిణీ చేసిన మొక్కలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణ,ఖాళీ స్థలాల్లో మరియు పంట పొలాల గట్ల మీద నాటి పచ్చదనం పెంచాలని సూచించారు. మానవ మనుగడుతో పాటు సమస్త జీవకోటికి ప్రాణాధారం మొక్కలే కాబట్టి వాటిని నాటి సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాధ్యత అందరి పై ఉందని గ్రామస్తులకు ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఆశ్రయ ఫౌండేషన్ చేయూత



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని రుక్మంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశ్రయ ఫౌండేషన్ సభ్యులు రాజవర్ధన్ ఆధ్వర్యంలో బ్యాగులు యోగా మ్యాట్ చెప్పులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ పేద విద్యార్థులకు ఎన్నో రకాలుగా బ్యాగ్ లు బుక్స్ పెన్నులు చెప్పులు యోగా మ్యాట్ లు విద్యకు సంబంధించిన అవసరమైన వస్తువులను ఉచితం గా పంపిణీ చేసేందుకు కృషి చేస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీకళ ఎంఆర్పి జనార్ధన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు వర్షాలు పడుతున్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని, పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ అన్నారు. జిల్లా నందు కురుస్తున్న వర్షాలకు ముఖ్యంగా గ్రామాలలో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్‌ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయన్నారు. ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటారు. కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని, అందరూ ఇళ్లలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని, నీటిని కాచి వడపోసి త్రాగాలన్నారు. పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం సబ్బుతో చేతులు కడుకోవాలని తెలిపారు. జిల్లాలో ఓఆర్ఎస్ డిపోలను ఏర్పాటు చేసి అత్యవసర మందులతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారని తెలిపారు. ఏఎన్ఎం లు, హెల్త్ సూపర్వైజర్లతో, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, ఎవరికైనా వైద్యము నందు ఇబ్బందులు ఉన్న వారిని తక్షణమే 108 సహాయంతో జిల్లాకు పంపాలని తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చాలా పాఠశాలలు పూర్తయ్యాయని కొన్ని పాఠశాలలు మాత్రమే మిగిలిపోయాయన్నారు. మిగిలిన వాటిని నెలాఖరు లోగా పూర్తిచేయాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మిగిలిపోయిన పాఠశాలల పనుల పురోభివృద్ధి పై ఒక్కొక్కటిగా సమీక్ష నిర్వహించారు. పాఠశాలకు పెయింటింగ్ పనులు సైతం త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## లొద్ది మల్లయ్య స్వామి దర్శనానికి అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని ధర్నా.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల పరిధిలో గల నల్లమల అటవీ ప్రాంతంలోని ఎత్తైన కొండల లోయలో వెలసిన లొద్ది మల్లయ్య స్వామిని భక్తులు దర్శించుకోవడానికి అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో అటవీశాఖ డిఎఫ్ఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆషాడశుద్ధ ఏకాదశి నాడు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కొండల కోనల్లో వెలసిన లొద్ది మల్లయ్య స్వామిని దర్శించుకునేందుకు ఎన్నాళ్లో ఎన్నో ఏళ్ల నుంచి భక్తులు తరలివచ్చి గుండంలో స్నానం చేసి లొద్ది మల్లయ్య స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అలాంటి మల్లయ్య క్షేత్ర దర్శనానికి అటవీశాఖ అధికారులు వన్యప్రాణులు పులుల సంచారం పేరుతో భక్తులకు అనుమతి ఇవ్వలేకపోవడం బాధాకరమని అన్నారు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈనెల 17న తొలి ఏకాదశి సందర్భంగా భక్తులకు లొద్ది మల్లయ్య స్వామి దర్శనానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అనంతరం అట విశాఖ డిఎఫ్ఓ వినతి పత్రం సమర్పించారు.

## పెన్షనర్లకు న్యాయం చేయాలని జె.ఎ.సి.నిరసన



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** తెలంగాణలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనకై రాష్ట్ర పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని జిల్లా పెన్షనర్లు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ద్వారా సమర్పించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు చేతబూని నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణాన్ని దద్దరిల్ల చేశారు .100 మందికి పైగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేసిన పెన్షనర్లు ఈ కార్యక్రమానికి హాజరైనారు. రాష్ట్ర జేఏసీ పక్షాన పరిశీలకులుగా ఎం భరత్ రెడ్డి, సి. హెచ్ .ఓంప్రకాష్ ,జి ప్రకాష్ రావు గారలు విచ్చేశారు. జిల్లా జేఏసీ పక్షాన కే రామదాసు, కేసీ వెంకటేశ్వర్లు ,ఎన్ కిష్టయ్య, వెంకట్ స్వామి గౌడ్ ,కే వామన్ కుమార్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. పెన్షనర్ల జేఏసీ ఎన్నో మార్లు నూతన ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లినా ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించడం తప్ప మరే సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికే పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలకు ఈ నెల నుంచి మరో డి ఏ తోడైందని ,ఈ బకాయిలు చెల్లించాలని, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ తో అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో నగదు రహిత చికిత్స అందించాలని ,ప్రతి జిల్లాలో కనీసం రెండు, హైదరాబాదులో 10 వెల్ నెస్ సెంటర్లు అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని, 398 రూపాయల వేతనంతో పనిచేసి రిటైర్ అయిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లతో పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం నామమాత్రంగా ఐదు శాతం ఇచ్చిన ఐఆర్ను 20 శాతానికి పెంచాలని ,'కమ్యూటేషన్ విలువ' తిరిగి చెల్లించే కాలాన్ని 15 సంవత్సరాల కు బదులు 12 సంవత్సరాలకు కుదించాలని, తెలంగాణ ఇన్సెంటివ్ను పెన్షనర్లకు మంజూరు చేయాలని' ప్రతి జిల్లాలోనూ హైదరాబాదులోనూ పెన్షనర్స్ భవనాలు నిర్మించాలని తదితర డిమాండ్లతో నిరసనను కొనసాగించారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే జూలై 30న హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర పెద్ద ఎత్తున జరిగే మౌన ప్రదర్శనకు పెన్షనర్లంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మొక్కలు నాటండి- ఆరోగ్యాన్ని కాపాడుకోండి: ఐజ మండల ఎంపీడీవో




**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం గుడిదొడ్డి వెంకటాపురం మొదలగు గ్రామాలలో నేడు సోమవారం వన మహోత్సవంలో భాగంగా ఈ గ్రామాలలో ఎంపీడీవోలు గ్రామ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు వారి చేతులమీదుగా కమ్యూనిటీ ప్లాంటేషన్లో మొక్కలు నాటడం జరిగింది, అలాగే ఐజ మండల కేంద్రానికి సంబంధించిన నేడు వివిధ గ్రామాలలో ఈ మొక్కలు నాటడం జరిగింది, ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గించి ఆరోగ్య సమస్యలకు తావు లేకుండా చేయొచ్చు అన్నారు చెట్లు నాటడం వల్ల అధిక వర్షాలు కురవడంతో పాటు భారతదేశానికి వెన్నుముక లాంటి వ్యవసాయ రంగం అభివృద్ధి దిశగా అడుగులు వేయడం వల్ల రైతులు వ్యవసాయం చేయుటకు సులువుగా అవకాశాలు ఏర్పడతాయని వారు అన్నారు, మొక్కలను నాటడం వల్ల ప్రజల యొక్క మరణశాతం తగ్గి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు మొక్కలను నాటాలని వారు అన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంపై అవగాహన



**పదర, మేజర్‌న్యూస్,** మండల కేంద్రంలో సోమవారం నాడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంపై అవగాహన కల్పించారు, కార్యక్రమానికి అచ్చంపేట సిడిపిఓ దమయంతి ముఖ్యఅతిథిగా హాజరైనారు, సిడిపిఓ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట అవగాహన కార్యక్రమం ఈనెల 15 నుండి 20 వరకు కొనసాగుతుందని ఆమె అన్నారు, ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఆమె సూచించారు, ప్రీస్కూల్ లో భాగంగా నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ సంబంధించిన బేసిక్ తరగతులకు సంబంధించి బోధిస్తారని అన్నారు, దీనివలన ప్రాథమిక పాఠశాలలో చేరే నాటికి పదాలపై అవగాహన పూర్వ గణితానికి సంబంధించిన భావనలు ఏర్పడతాయని సిడిపిఓ అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్, ప్రీస్కూల్ పిల్లలు ఉన్నారు.

## జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో బిజినపల్లి విద్యార్థుల ప్రతిభ



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పటేల్ ఫంక్షన్లో ఈనెల 14న నిర్వహించిన టైక్వాండో పోటీలకు మండలం లోని బిజినపల్లి వట్టెం మహదేవన్ పేట మంగునూరు గ్రామాల నుండి 23 మంది విద్యార్థులు పాల్గొని గోల్డ్ మెడల్స్ మరియు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు నాగర్ కర్నూల్ జిల్లా సెక్రెటరీ శేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాస్థాయిలో ఉత్తమ మెడల్స్ సాధించిన విద్యార్థులు ఈనెల 19 20 21న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వినతి జస్వంతి వైష్ణవి చంద్రిక మీనాక్షి మధుప్రియ ఐశ్వర్య చందన జయశ్రీ ద్రాక్షావలి కృష్ణ చైతన్య లకు మెడల్స్ అందజేశారు

## భావితరాలకు మొక్కలే జీవనాధారం

### - జస్ట్ యూనియన్ బాలానగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్



**బాలానగర్, మేజర్ న్యూస్ :** నేటి మొక్కలే రేపటి భవిష్యత్తుకు జీవనాధారం అని ప్రతి ఒక్కరం మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ స్టేట్ తెలంగాణ బాలనగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ అభిప్రాయపడ్డారు. సోమవారం ఈమేరకు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఇన్చార్జి ఎంపీడీవో విజయ కుమారితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అధికారులతో కలిసి మొక్కలు నాటడం సంతోషంగా ఉందని జర్నలిస్టు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. గతంలో తమ యూనియన్ అధ్వరంలో అనేక సార్లు మొక్కలు నాటడం జరిగిందని, పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని లక్ష్మణ్ నాయక్ గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు చెట్లు నాటే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో విజయ కుమారి, ఎంపీఓ రాజశేఖర్, జర్నలిస్టులు శేఖర్ రెడ్డి, మల్దే శ్రీశైలం, నవీన్ కుమార్, బస్వరాజ్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడిబాట ర్యాలీ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామములో సోమవారం అమ్మమాట అంగన్వాడీ బాట ర్యాలీ కార్యక్రమము చేపట్టడం జరిగింది ఈ కార్య క్రమంలో పిల్లలతో పాటలు మరియు కథలు చెప్పించడం జరిగింది. కార్యక్రమములో మాజీ సర్పంచ్ రఘు వర్ధన్ గౌడ్ ఆంగన్ వాడ సూపర్వైజర్ రజీత అంగన్వాడి టీచర్ కౌసల్య ప్రధానోపాధ్యాయులు గోపాల్ పంచాయతీ సెక్రటరీ సత్యవతి దామోదర్ యాదవ్ నిరంజన్ పురుషోత్తం తిరుపతన్న దేవన్న ఆంజనేయులు రవి కారోబర్ శివ అంగన్వాడీ ఆయా అంజమ్మ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ మొక్కల సాగుతో రైతులకు మంచి లాభాలు

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆయిల్ ఫామ్ మొక్కల సాగుతో రైతులకు మంచి లాభాలు వస్తాయని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కల్వకుర్తి మండల కేంద్రంలో వనమహోత్స వం సందర్భంగా మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ లో భాగంగా రైతు సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కను ఎమ్మెల్యే నాటి నీరు పోశారు. ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ఒకసారి నాటుకుంటే నాలుగో సంవత్సరం నుండి 30 సంవత్సరాల వరకు రైతుకు స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు, చీడ, పీడల బెడద తక్కువగా ఉంటుందని, అకాల వర్షాలు, వడగండ్లు ఈ పంటపై ఎలాంటిప్రభావం చూపదన్నారు, అంతర పంటలతో రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు, ఆయిల్ పామ్ చట్టం 1993 ప్రకారం ఈ పంటను ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారము ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ పంట టన్ను ధర కూడా ప్రతినెల ప్రభుత్వమే నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ పంట ఒక మొక్క ధర 193 రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం కేవలం 20 రూపాయలకే రైతులకు సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, సన్న చిన్న కారు రైతులకు 90% సబ్సిడీ, ఐదు ఎకరాల పైబడిన రైతులకు 80 శాతం సబ్సిడీ పై డ్రిప్పు ను ప్రభుత్వం అందిస్తుందన్నారు, నాలుగు సంవత్సరాల పంట నిర్వహణకై ఒక ఎకరానికి ప్రభుత్వం నుండి 50 వేల 198 రూపాయలు సబ్సిడీ రూపంలో అందించడం జరుగుతుందన్నారు, ఈ ఆయిల్ పామ్ తోటల ప్రోత్సాహకం అంతర పంటల సాగుకు రూ.2,100, ఆయిల్ పామ్ తోట యాజమాన్యం కోసం రూ.2,100 మొత్తం కలిపి రూ.4,200 ఒక ఎకరానికి చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేయటం జరుగుతుందన్నారు, నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 1508 రైతులకు గాను 5813 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందన్నారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 2800 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకై సన్నాహాలు చేయడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, జిల్లెల్ల రాములు, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, బాలు నాయక్, రవీందర్, నాయకులు రామ్ రెడ్డి, దామోదర్ గౌడ్, రాహుల్, లక్ష్మయ్య, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి డి, చక్రపాణి, కల్వకుర్తి ఉద్యాన అధికారి పి, ఇమ్రాన, నాగర్ కర్నూల్ ఉద్యాన అధికారి కె, చంద్రశేఖర్, కొల్లాపూర్ ఉద్యాన అధికారి ఎం, లక్ష్మణ్, అచ్చంపేట ఉద్యాన అధికారి సౌమ్య, యువ నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్ పాల్గొన్నారు.

## ముదిరాజుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - మత్స్యకార సంఘం జిల్లా నాయకులు వెంకటస్వామి ముదిరాజ్ తుమ్మల అల్లోజి ముదిరాజ్



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ సమస్యలను పరిష్కారం చేయాలని ఎన్నో సంవత్సరాల చిరకాల కోరికగా మిగిలిన బీసీ డీ నుండి బిసి ఏకు ముదిరాజులను చేర్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు వెంకటస్వామి తుమ్మల అల్లోజీలు కోరారు ముదిరాజుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 100 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మత్స్యశాఖ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు రాజకీయరంగంలో ముదిరాజుల ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ శాసనమండలిలో మూడు స్థానాలు ముదిరాజులకు కల్పించాలని రాజ్యసభలో ఒక స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు మత్స్కారుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొడుగు సహదేవుడు మస్కూరి బంగారయ్య సొప్పరి బాలస్వామి మిద్దె యాదయ్య కాశన్న పేట శంకరయ్య నరసింహ జంగయ్య శ్రీనివాసులు మన్నెంకొండ ఇండ్ల మల్లికార్జున తిరుపతయ్య బాలస్వామి ఆంజనేయులు శ్రీశైలం పర్వతాలు ఆంజనేయులు కేశవులు తదితరులు పాల్గొన్నారు

## మహిళ ఉద్యోగస్తులు వేధింపులకు గురైతే సమాచారం ఇవ్వాలి : షి టీమ్ పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో మహిళ పై జరిగే నేరాలపై, ఉద్యోగరీత్యా వారు పని చేస్తున్న దగ్గర మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన, లైంగిక వేధించిన, సోషల్ మీడియా ద్వారా ఫోటోలను మార్ఫింగ్ చేసి వేధించిన, వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ లో అసభ్యకరంగా మెసేజ్లు చేసిన, మహిళ ఉద్యోగుల తో అసభ్యకరంగా ప్రవర్తించిన అట్టి వ్యక్తుల సమాచారం షి టీమ్ పోలీసులకు సెల్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని షి టీమ్ పోలీసులు బాలరాజ్ తెలిపారు. అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్యోగస్తులకు అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టాలని ఉద్దేశంతో నారాయణపేట జిల్లా పరిధిలో షి టీమ్ పోలీసులు మహిళ నేరాలను అరికట్టాలని ఉద్దేశంతో పని చేస్తున్నారు అని ధైర్యంగా పోలీసులకు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బలరాజ్, సమీన, చెన్నయ్య, భరోసా టీమ్ రాధిక, దేవి మహిళా సాధికారత సంస్థ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల కోసం, పోస్ట్ కార్డులతో సి ఎం కు వినతి

### - బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి



**ఐజ మేజర్ న్యూస్ :** సోమవారం అయిజ మున్సిపాలిటీ లోని గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు శ్రీ హరిహర జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థులు, వారికి కావలసినటువంటి డిగ్రీ కళాశాల, వసతి గృహాలు మరియు బస్ సౌకర్యం కావాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డు ద్వార వారి సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలంలో అత్యధికంగా వేల సంఖ్యలో విద్యార్థులు ఉన్నారు. వారికి చదువుకోవడానిక సరైనటువంటి వసతులు లేక, వారు మధ్యలోనే చదువు బంద్ చేసి, వారి తల్లిదండ్రులకు చదివించే స్తోమత లేక అమ్మాయిలకు త్వరగా పెళ్లి చేసి పంపుతున్నారు. అబ్బాయిలకు కూలి పనికి, సీడ్ పత్తులకు పంపి వారి భవిష్యత్తు సర్వనాశనం అవుతున్నది అలాగే అబ్బాయిలకు పెళ్లి కూడా కావడం లేదు. అలాగే గ్రామాలకు సరైనటువంటి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చాలా కష్టాలు పడుతున్నారు. అలాగే ఎంతో మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. కనుక దీన్ని దృష్టిలో ఉంచుకొని అమ్మాయిలకు, అబ్బాయిలకు వసతి గృహాలు, పై చదువుల కోసం డిగ్రీ కళాశాలను మరియు గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాము. ఒకవేళ తక్షణమే మంజూరు చేయనియడల, భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రదీప్ కుమార్ మరియు కంపాటి భగత్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జి.వెంకటేష్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరేశ్ గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మణాచారి, బూత్ అధ్యక్షులు గడిగ రఘు, నర్సింలు రాజశేఖర్ మరియు క్రియాశీలక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంబీఏ విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ అవగాహన



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్:** సోమవారం పాలమూరు యూనివర్సిటీలో ఎంబీఏ విభాగము ఆధ్వర్యంలో నాల్గవ సెమిస్టర్ చదివే ఎంబీఏ విద్యార్థులకు ఆశిక్ టు ను ఏ విధంగా సెలక్ట్ చేసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రోగ్రాం ని ప్రారంభించారు. మధుసూదన్ మాట్లాడుతూ, మార్కెట్లో నూతన పోవడం గమనిస్తూ, మానవాళి మనుగడ సజావు కోసము ఎంబీఏ విద్యార్థులు పాటుపడాలని అన్నారు. ముఖ్య వక్త ప్రొఫెసర్ అచలపతి మాట్లాడుతూ, మేనేజ్మెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆన్ రీసెర్చ్ అండ్ ప్రాజెక్ట్ వర్క్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు విస్తృత పరిశోధన చేయాలని, ఒక ప్రాజెక్టును ఎన్నుకునేటప్పుడు పూర్వపరాలు పరిశీలించాలని, సంబంధిత రిఫరెన్సులు తీసుకొని వాటి జర్నల్స్ అన్నిటిని ఒక డాక్యుమెంట్ రూపంలో పొందుపరిచి సమర్పించాలని అన్నారు. పి యు అనుబంధ కాలేజీలో చదివి విద్యార్థులు హాజరయ్యారు. అనంతరము ఓ మంచి ప్రాజెక్టు సబ్మిట్ చేసిన విద్యార్థులకు ప్రైజ్ మనీని అతిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఎస్అర్జున్ కుమార్, కో కన్వీనర్ డాక్టర్ నాగ సుధా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ ఎం అరుంధతి రెడ్డి, జావేద్, విజయ్ రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలు వినియోగించుకోండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో నెల 15 నుంచి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. మున్సిపాలిటీలోని పైపాడు లో సోమవారం అంగన్వాడి ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించి అంగన్వాడి పిల్లలతో పాటు వారి యొక్క తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్వాడి సూపర్వైజర్ వెంకటేశ్వరి మాట్లాడుతూ పిల్లలకు ప్రాథమిక విద్యతో పాటు వీరి ఆరోగ్య రక్షణకు పోషణ ఆహారం అందించడం జరుగుతుంది. హెచ్ఎం శివుడు. ఏఎన్ఎం లక్ష్మి .అంగన్వాడీ టీచర్లు. ఆశా వర్కర్లు. అంగన్వాడి పిల్లలు .తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

### - వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వాడ్యాల్ గ్రామానికి చెందిన బోర్ర వెంకటయ్య వాడియాల్ స్టేజి దగ్గర చిన్న టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ జీవనం సాగించేవారు ప్రమాదవశాత్తు ఆదివారం అర్ధరాత్రి ఛాతి దగ్గర నొప్పురావడంతో భార్యకు నొప్పిగా ఉందని తెలపడంతో చుట్టుప్రక్కల వారిని పిలిచేసరికి మంచంపైనే పడుకొని గుండెపోటుతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ కమిటీ సభ్యులతో కలిసి మృతి చెందిన బోర్ర వెంకటయ్య ఇంటికి చేరుకొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వెంకటయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని వారు అన్నారు అంతక్రియలకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘం సభ్యులు జహంగీర్ గంజి శేఖర్ బాల నారాయణ శ్రీను శంకర్ నర్సింలు సుదర్శన్ లక్ష్మణ్ యాదయ్య పాల్గొన్నారు.

## మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి పుట్టినరోజు వేడుక సందర్భంగా జూబ్లీహిల్స్ లోని వారి గృహంలో పుట్టినరోజు వేడుకల్లో జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, హాజరై శాలువా కప్పి, పూష్పగుచ్చాం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రోడ్లకు మహర్దశ

- రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- 56 కోట్ల నిధులతో బాలానగర్ నుండి గంగాపూర్ వరకు డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు
- హాజరైన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు
- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు







**బాలానగర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రోడ్లు అభివృద్ధి చెందుతున్నాయనీ రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్లను ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడతామని రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బాలనగర్ నుండి గంగాపూర్ గ్రామం వరకు ఉన్న 28 కిలోమీటర్ల డబల్ రోడ్డు నిర్మాణ పనులకు ఆర్ అండ్ బి రాష్ట్ర శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి, మహబూబ్నగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. సోమవారం ఈమేరకు తాహసిల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా భాగంగా ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. అంతకుముందు జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ రోడ్ల శంకుస్థాపనలకు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మంత్రులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాయికల్ టోల్ ప్లాజా దగ్గర ఘన స్వాగతం పలికారు. బాలానగర్ నుండి గంగాపూరు వరకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో 56 కోట్లతో నూతనంగా వేస్తున్న డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం పట్ల మండల వాసులు కాంగ్రెస్ నాయకులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నూతన అభివృద్ధికి స్వీకారం చుట్టిన ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి

- నవాబ్‌పేట నుండి తిరుమలాపూర్ వరకు డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి, పార్లమెంట్ సభ్యురాలు





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం లోని తిరుమలాపూర్ శివారు నుండి నవాబ్ పేట వరకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో 20 కోట్లతో నూతనంగా వేస్తున్న డబుల్ రోడ్డును సోమవారం రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఎన్నో రకాల అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల సంక్షేమం అహర్నిశలు కృషి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ముమ్ముందు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.గత పాలన నుండి ప్రజలు విముక్తి పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి,యెన్నం శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు బాద్మి శివకుమార్ అశోక్ తులసి రాం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య మండల బీజేపీ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు గవీండ్ల రాజుయూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాసు యాదవ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి కోట్ల రాజేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ నర్సింహ చారి రఘువీర శర్మ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి జహీర్,బాలా త్రిపుర సుందరి గిరిజన ఆదివాసీ జిల్లా కన్వీనర్ లింగం నాయక్ పోమాల లింగం లక్ష్మి నారాయణ శ్రీనివాస్ చారి నీల్య నాయక్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీహరి నవాజ్ రెడ్డి రవిందర్ రెడ్డి భూపాల్ రెడ్డి షబ్బీర్ అలీ మైనోద్దీన్, ఖాజా మైనోద్దీన్ పుట్టి ఆంజనేయులు శ్రీనివాస్ అమ్మాపూర్ నర్సింహులు అంబదాస్ నాయక్ గోపాల్ నాయక్ బంక వెంకటయ్య కొల్లి నర్సింహులు వెంకటేష్ గౌడ్ బంక ఆంజనేయులు శివ కుమార్ దేవని ఆనంద్ నీలకంఠ గోపాల్ యాదవ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మిడ్జిల్ నుండి రెడ్డి కూడా వరకు డబల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ. మండలంలోని రెడ్డి గూడ చిల్వేర్ నుండి వెల్గొమ్మల కొత్తూరు మీదుగా మిడ్జిల్ వరకు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సోమవారం బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు జిల్లా వెనుకబడిన జిల్లా తెలంగాణ వస్తే బ్రతుకులు బాగుపడతాయి అనుకుంటే పాలకులు బాగుపడ్డారు కోటీశ్వరులయ్యారు తప్ప ప్రజలు మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని ఏ ఒక్క ఎకరాకు నీరు రాలేదని అప్పట్లో రాజశేఖర్ రెడ్డి హయాంలోనే రైతులకు నీరు అందిందని పాలమూరు నుండి గెలిచి అభివృద్ధి చేసింది ఏమీ లేదు కానీ తెలంగాణ వచ్చిన తర్వాత పది సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నావు తప్ప పాలమూరుకి చేసింది ఏమీ లేదు పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం మీ అదృష్టమని అదే కాకుండా మిడ్జిల్ నుండి జెడ్పిటిసిగా ఇక్కడినుండే రాజకీయంగా ఎదిగారని వచ్చే నాలుగున్నర సంవత్సరాలలో మన జిల్లాని అభివృద్ధి చేస్తామని జడ్చర్ల నియోజకవర్గం లో యువ నాయకుడు ఎమ్మెల్యేగా ఉన్నాడు జాతీయ నాయకురాలు ఎంపి గా ఉన్నారని జడ్చర్ల నియోజకవర్గం లో 50 నుంచి 60 కోట్లకు పైగా ఖర్చు చేయడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుద్ రెడ్డి. మన్నే శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి. బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు త్రిపుర సుందరి దేవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు లాలు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి. నాయకులు గౌస్ రాజేశ్వర్. ఆయా గ్రామాల నుండి విచ్చేసిన కాంగ్రెస్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేవు విద్యార్థి సంఘాలు నాయకులు బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు డి.శేఖర్, బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి.దాస్



**కొల్లాపూర్, మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్వి జిల్లా నాయకులు డి శేఖర్ ,అన్వేష్ గౌడు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి దాస్ మాట్లాడుతూ ఈ రోజు సెక్రటరీ ముట్టడిలో భాగంగా కొల్లాపూర్ లో విద్యార్థి సంఘాల నాయకులను %దీ=ాం% విద్యార్థి నాయకుడు డి శేఖర్ ,అన్వేష్ గౌడ్ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి దాస్ ను మండల పరిధిలో కుడికిల్ల సింగోటం గ్రామాల్లోకి వచ్చి రాత్రి 8 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు అదుపులోకి తీసుకున్న కొల్లాపూర్ పోలీసులు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తా ఉంటే విద్యార్థులను ఎక్కడికక్కడ కట్టడి చేస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నాడని తెలిపారు. అక్రమ నిర్బంధాలు అరెస్టులు విద్యార్థి ఉద్యమాలను ఆపలేవని కొట్లాడే తెచ్చుకున్న రాష్ట్రంలో నిరంతరం విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోట్లాడుతారని ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యార్థుల ఉద్యమాన్ని ముందు నడిపిస్తామని తెలిపారు.

## అరెస్టులతో నిరుద్యోగ విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరు తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసంద్రం రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** సియం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేసి విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపాలని రామలింగం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు సొంతంగా ఒక్క నోటిఫికేషన్ వేయలేదు అని గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ మళ్లీ కొన్ని పోస్టులు కలిపి కొత్త నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని అయితే డీయస్ సి గ్రూప్స్ వాయిదా వేయాలని అన్నారు. హైదరాబాద్‌లో సోమవారం సెక్రటరీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులు ధర్నాలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంకు పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న ప్రేమ నిరుద్యోగులపై లేదని రామలింగం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు ఇప్పటి వరకు మంత్రి లేకపోడంలో మీ అంతర్యం ఏమిటి అని నిరుద్యోగులతో పెట్టుకుంటే మాడి మషాయిపోతారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో నిరుద్యోగులు సాగర్, బాల్ రెడ్డి, నరసింహ, మహేందర్, శ్రీను ఉన్నారు.

## వీధి కుక్కల దాడిలో 50 నాటు కోడిపుంజులు మృతి



**లింగాల,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో కోమటికుంట గ్రామానికి చెందిన గడ్డి పోగుల కాసిం అనే రైతు తన కోళ్లు ఫామ్‌లో వీధి కుక్కలు దాడి చేయగా 50 నాటు కోడిపుంజులు మృతి చెందాయి. వీటి విలువ సుమారుగా రు. 50 వేల వరకు ఉంటుందని తెలిపారు. వీధి కుక్కల బెడద తప్పించాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్ కర్ణ,పంచాయితీ కార్యదర్శి సైదుబాబుకు ఎన్నిసార్లు రైతులు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నివారించాలని కోరారు.

## బీటీ మరమ్మతులకు నిధులు ఇవ్వాలని ఎంపీ అరుణమ్మకు వినతి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామం నుంచి కారూర్ గ్రామానికి వెళ్ళాలంటే బీటీ రోడ్డు పూర్తిగా గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందుల్లో వెళుతున్నారు అని బీజేపీ పార్టీ జిల్లా నాయకులు ఎంపీ డీకే అరుణమ్మ కు వినతి పత్రాన్ని అందజేశారు. తమ గ్రామానికి ఆకస్మిక పరిస్థితి గానీ ఎవరైనా ఆనారోగ్యంతో ఉంటే అంబులెన్స్ రావాలంటే మరింత ఆలస్యం వస్తుంది అని వారు సమస్యలను ఎంపీ అరుణమ్మకు చెప్పారు. ఈ విషయంపై ఎంపీ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గవీండ్ల రాజు నాయకులు మధుసూదన్ రెడ్డి లక్ష్మి నారాయణ శ్రీనివాస్ చారి బస్వరాజు రవి రామకృష్ణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారితో మంత్రుల ఆప్యాయత బిచ్చు నాయక్ కుమారుడిని అక్కున చేర్చుకున్న అనిరుద్ రెడ్డి



**బాలానగర్ మేజర్ న్యూస్:** బాలానగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బిచ్చు నాయక్ కుమారుడు విహాన్ తేజ్‌ను రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆప్యాయంగా ఎత్తుకొని ఆశీర్వదించారు. అలాగే జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి బిచ్చునయ్య కుమారుడిని అక్కున చేర్చుకొని మంచి చదువు చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి విహాన్ నుదుటిపై ముద్దు పెట్టి భవిష్యత్తులో ఏమవుతావని చిన్నారిని ప్రశ్నించగా తాను కూడా మీలాగే ఎమ్మెల్యేను అవుతానని చమత్కరించడంతో అందరూ చిరునవ్వులు చిందారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు సైతం చిన్నారిని పలకరించి ఆశీర్వదించారు. చిన్నారి చిలిపి మాటలకు నాయకులంతా చిరునవ్వులు చిందించారు.

## ఉపాధ్యాయులను నియమించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి.



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** చిన్నచింతకుంట మండలం ఉంద్యాల గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వెంటనే ఉపాధ్యాయుల నియమించాలని మహబూబ్నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేందర్ ప్రతాప్ కు సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం మాట్లాడుతూ చిన్నచింత కుంట మండలం, ఉంద్యాల గ్రామానికి చెందిన జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు కావచ్చునా 160 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉన్నది. ప్రైవేట్ పాఠశాలల్లో డబ్బులు కట్టి చదువులు చదివించుకోలేని పరిస్థితిలో వారి కుటుంబలు దాపరించి ఉన్నాయ్. దానివల్ల పేద విద్యార్థులు పై చదువులు చదవాలనే ఆశను మధ్యలోనే వదిలేసి పనులకు, వలసలు వెళ్లే దుస్థితి వస్తుంది. కాబట్టి వీరంతా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు. గతం గత సంవత్సరంలో 8 మంది ఉపాధ్యాయులు ఉన్న, వారంతా ఈ విద్యా సంవత్సరంలో బదిలీ కావడం వల్ల ఒక్క టీచర్ కూడా లేని పరిస్థితి ఈ పాఠశాలలో ఉంది ఇప్పుడున్న హెడ్మాస్టర్ కూడా 20రోజులలో రిటర్మెంట్ వయసు వస్తున్న పరిస్థితి ఉంది. కాబట్టి దీనిపై పై అధికారులు వెంటనే స్పందించి చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామంలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌కు నూతన హెచ్‌ఎం మరియు 8మంది ఉపాధ్యాయులను కేటాయించి, విద్యార్థులకు న్యాయం చేయాలని పిడిఎస్ యూ గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్ములు, అవంతిక, ప్రవళిక,పావని మహేశ్వరి, పవిత్ర, కల్పనలు పాల్గొన్నారు.

## ముసురు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. డీఎస్పీ



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి తెలిపారు. మట్టి మిద్దెలు, గుడిసెలు ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. నిరంతరం వర్షాలు కురుస్తున్నందున పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన తక్షణమే స్పందించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే పిల్లల సరదా కోసం చెరువులు, కుంటలు, కాలువలు, కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఉన్నవారు ఈత కొట్టడానికి సెల్ఫీలు దిగడానికి వెళ్లరాదని ప్రజలను కోరారు. పిల్లలను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. వాహనదారులు రోడ్లపై వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని వర్షాలు కురుస్తున్నందున రోడ్డు ప్రమాదాలు అవకాశం ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని డిఎస్పీ తెలిపారు.

## సామాజిక రుగ్మతల అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** సోషల్ వర్క్ విభాగం పాలమూరు యూనివర్సిటీ మరియు ప్రవాహ ఆర్గనైజేషన్ న్యూఢిల్లి సంయుక్తంగా సామాజిక రుగ్మాతలపై యువతి యువకులలో అవగాహన కార్యక్రమాన్ని పియు లో నిర్వహించారు. కార్యక్రమానికి సంబంధించి సోమవారం డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ ప్రిన్సిపాల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ పాలమూరు యూనివర్సిటీ వారి చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నేడు మధ్యాహ్నం 2 గంటలకు లైబ్రరీ హాల్ లో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి రిజిస్ట్రార్ పాలమూరు యూనివర్సిటీ మరియు ప్రవాహ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి సోషల్ సైన్స్ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని యువత మీద ప్రభావం చూపిస్తున్నటువంటి పరిస్థితులను నాటకం రూపంలో నృత్య రూపంలో యూనివర్సిటీ యువతను ఆలోపింపజేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ సూచించారనీ సోషల్ వర్క్ విభాగం అధిపతి డాక్టర్ బండి పర్వతాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ పి ఆర్ ఓ డా. రవి కుమార్, డిపార్ట్మెంట్ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకుడిని అరెస్ట్



**గోపాలపేట మేజర్‌న్యూస్:** డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని నిరసన వ్యక్తం చేస్తూ సచివాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా గోపాల్పేట బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ ను అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు పెంచమని అడిగితే సాంకేతిక కారణాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు ఎంతో మంది నిరుద్యోగులు ఎన్నో పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సందర్భంగా పరీక్ష పరీక్షకు సరిపడేంత సమయం ఇవ్వాలని అడగడం తప్ప అని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం చేతగాక నిరుద్యోగులపై దాడి చేస్తుందని అన్నారు టెట్ పరీక్ష నిర్వహించి నెల రోజులు కాకముందుకే డీఎస్సీ పరీక్షలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సి పరీక్షను వాయిదా వేయాలని కోరారు.

## దేవాలయ అభివృద్ధికి రూ. 10 వేలు సహకారం అందించిన ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయ అబివృద్ధికి ఆ గ్రామానికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు అందరూ కలిసి రూ. 10వేలు ఆర్థిక సహకారాన్ని సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. యూనియన్ అధ్యక్షులు మండ్ల మనివర్ధన్ అధ్వర్యంలో సభ్యులందరూ దేవాలయ కమిటి సభ్యులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## పరామర్శించిన బిజెపి నాయకులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ బస్సు డిసిఎం ఢీకొన్న దుర్ఘటనలో గాయపడిన క్షతగాత్రులను జడ్చర్లకు చెందిన బిజెపి నాయకులు సోమవారం పరామర్శించారు. ఏపీ హెల్త్ మినిస్టర్ సూచన మేరకు క్షతగాత్రులనీ పలకరించి ప్రమాద విషయాలు తెలుసుకొని వారికి పాలు బ్రెడ్ అందించినట్టు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు వెంకట్ , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ పిట్టల నరెష్, వెంకట్ ముదిరాజ్ ఉన్నారు.

## వర్షం కోసం అఖండ భజన



**ఐజ మేజర్‌న్యూస్:** అయిజ మండలం సంకాపురం గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో విజయ రాయ భజన మండలి సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో సోమవారం అఖండ భజన ప్రారంభ మైంది. గత 20 రోజులుగా నడిగడ్డలో వర్షం లేకపోవడంతో పంటలు ఎండు దశకు చేరుకున్నాయి. దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. నడిగడ్డ రైతులు వరుణుడు కరుణించాలని వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ భజన ప్రారంభించారు. అంతకుముందు గ్రామదేవతలకు నదీ జలాలతో అభిషేకం నిర్వహించి, అర్చన, ఆకు పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి వర్షాలు కురవాలని వేడుకున్నారు.

## నిరుద్యోగులపై ఉక్కుపాదం మోపుతున్న కాంగ్రెస్ బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



**ఐజ మేజర్ న్యూస్ :** నిరుద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కు పాదం మోపుతోందని జోగులాంబ జిల్లా టిఆర్ఎస్వి కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య పేర్కొన్నారు. సోమవారం ఐజ మండలం ఎస్సై విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తుగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ను మరియు నిరుద్యోగలు దర్వేష్, విజయ్, బీచుపల్లి, సుభాన్, బ్రహ్మము, గిత్తల రాముడు, షఫీ,మోహన్ రెడ్డి, జమన్న గౌడ్, ప్రవీణ్ లను అరెస్ట్ చేసిస్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో విద్యార్థి,ప్రజా ఉద్యమ నాయకులు పై ఎన్ని నిర్బంధాలు పెట్టినా ఉద్యమాలను అపాలేరు. ప్రాథమిక హక్కును,నిరసన మరియు భావవ్యక్తీకరణ తెలియజేసే హక్కును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరించి వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈఅక్రమ అరెస్టు నిర్బందాలను ఖండించాలని కోరుతున్నాం అని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం : ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 4వ వార్డుకు చెందిన మల్లెల బాలస్వామి ఆదివారం మృతి చెందాడు. వార్డుకు చెందిన ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, చిట్యాల నరేందర్, ఎల్లపు కురుమూర్తి, కె శివకుమార్, లక్ష్మణ్, గౌంది రాజు, పి కురుమూర్తి , సారాయి వెంకటేష్, నరేందర్, బీచుపల్లి, ఏ తిరుపతయ్య, మల్లెల గోపాల్ ,ఎల్లపు నారాయణ లు మల్లెల బాలస్వామి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## కామ్రేడ్ యాప చెట్టు సునీల్ వర్ధంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన కామ్రేడ్ యాప చెట్టు సునీల్ 13వ వర్ధంతిని సిపిఎం సిపిఐ సభ్యులు స్థూపానికి కి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరింప చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు జి మహేష్ యాప చెట్టు సుధాకర్ యాప చెట్టు చంద్రశేఖర్ యాప చెట్టు రాజన్న బాలపిరు లోకేష్ సిపిఎం నాయకులు జి రమేష్ విష్ణు గంధం కళ్యాణ్ అశోక్ తదితరులున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై నవీద్

**కృష్ణ మేజర్ న్యూస్ :** గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు కృష్ణ మండల ప్రజలు ముఖ్యంగా నది తీర పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నవీద్ సూచించారు. యువతి, యువకులు సరదా కోసం సెల్ఫీలు, వీడియోలు అంటూ చెరువులు, వాగుల, నదీ తీరానికి ఎవరు కూడా వెళ్లకూడదని హెచ్చరించారు. ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అత్యవసర సేవల కోసం 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ఎస్సై నవీద్ తెలిపారు.

# నిర్బంధాలు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేస్తున్న పోలీసులు

### - మహబూబ్ నగర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.రాజు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని, ఈ ప్రజా పాలనలో ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి సరైన న్యాయం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎ ఐఎసెఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర సచివాలయం ముట్టడికి ప్రయత్నించిన నాయకులను పోలీసులు కాంచన బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సి.రాజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ లు పెయింటింగ్ లో ఉండడం వలన ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పేద విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . సమస్య పరిష్కారం కోసం నూతన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పెయింటింగ్స్ స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా నాయకులు సురేష్. అశోక్. విజయ్. నాగేంద్ర పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు, ఈ ధర్నాలో ఐసిడిఎస్ ఆమనగల్ ప్రాజెక్టు కల్వకుర్తి ప్రాజెక్టు ల పరిధిలోని అన్ని మండలాల అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అంగన్వాడీ ఉద్యోగులు 25 రోజులు సమ్మె చేయడం జరిగిందని, సమ్మె సందర్భంగా ఐసిడిఎస్ ఉన్నతాధికారులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు రెండు లక్షలు, ఆయాకు ఒక లక్ష ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు, 25 రోజుల సమ్మె వేతనం కూడా చెల్లిస్తామని ఇప్పటివరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శివరాములు, పెంటయ్య, అంగన్వాడి కల్వకుర్తి ప్రాజెక్ట్ నాయకురాలు అలివేలు, శిరీష, సుచరిత, లక్ష్మమ్మ, స్వప్న, లక్ష్మీ, నిర్మల, మహాలక్ష్మి, ఆమనగల్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ, సుగుణ, చంద్రకళ, రాజ్యలక్ష్మి, పద్మ, అలివేలు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తుర్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు మంజురాణి, స్వాతి ప్రమోషన్పై వెళ్లారు. అదేవిధంగా పి. కవిత మండలంలోని జూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. సోమవారం పాఠశాల హెచ్ఎం మహిపాల్నాయక్ అధ్యక్షతన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎంఈవో శంకర్ నాయక్. మండల కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్ రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్యలు హాజరై ప్రమోషన్, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో 45 ఏళ్లుగా స్వీపర్గా పనిచేసి రిటైర్మెంట్ పొందిన నిరంజన్ను ఎంఈవో శం కర్నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన తురకలపల్లికి చెందిన పూర్వ విద్యార్థులు నరేష్ సురేష్ లు 15వేల రూపాయలతో పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మైక్ సెట్ బహూకరించిన పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, సంధ్యారాణి, యాదమ్మ, కవిత, తుల్చ్య , కృష్ణయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పీర్ల సంబరాలు



**లింగాల, మేజర్ న్యూస్:** తప్పెట దరువులకు ధూలా, అసోన్ ధూలా అంటూ అలాయి చుట్టు యువకులు చిందులు వేస్తూ ఉత్సాహంగా గ్రామాలలోనూ, పల్లెలలోనూ సాగే పీర్ల పండుగ ఉత్సవాలతో నల్లమల ప్రాంతంలోని లింగాల మండలంలోని అనేక గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది. లింగాల మండలంలోని అంబటిపల్లి, దారారం, కొత్తకుంటపల్లి, అవుసలికుంట, అప్పాయిపల్లి, సురాపూర్, రాయవరం, కోమటికుంట, చెన్నంపల్లి గ్రామాలలో పీర్ల పండగ చాలా ఘనంగా జరుపుకునే ఈ ఉత్సవాలకు వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గ్రామాలలో పీర్ల చావిడిలో కొలువుదీరిన పీర్లను దర్శించుకుని దట్టీలు, కొబ్బరి కుడకలు, బెల్లం వంటివి సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. పీర్ల చావిడి ఎదుట ఏర్పాటు చేసిన పెద్ద అగ్నిగుండం (అలాయి) చుట్టు మొహరం పండగ వరకు రాత్రివేళల్లో అగ్నిగుండం చుట్టు యువతీ, యువకులు కలిసి అలాయి, బలాయి పేరుతో ఆటపాటలతో సంబరాలను జరుపు కుంటున్నారు. ముసురుతో కూడిన వర్షం మొహరం ఉత్సవాలకి అడ్డంకిగా, ఇబ్బంది కరంగా మారినప్పటికీ భక్తులు అదేమీ పట్టించు కోకుండా సాంప్రదాయ రీతిలో, భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను జరుపుకుంటు ఉండడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. హిందూ, ముస్లింల ఐక్యతకు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండగ ఉత్సవాలలో భాగంగా సోమవారం వివిధ గ్రామాలలోని ప్రధాన వీధుల గుండా పీర్లను ముసురుతో కూడిన వానలో సైతం తడుస్తూనే ఊరేగిస్తూ సందడి చేశారు

## రాష్ట్ర సీడ్ విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన శ్రీకాంత్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పలు కార్పోరేషన్ లకు నూతన చైర్మెన్ ల నియామకం లో భాగంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుకెంట అన్వేష్ రెడ్డికి రాష్ట్ర సిడ్ .విత్తనాభివృద్ధి. కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యత రావడంతో నేడు పదవి బాధ్యతలు స్వీకరించిన అన్వేష్ రెడ్డి నీ కలిసి పుష్ప గుచ్చంతో హర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర .కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంగన్వాడీల ధర్నా




**పాలమూరు మేజర్ న్యూస్ :** రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జీవో 10ని రద్దుచేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచుతూ సౌకర్యం కల్పించాలన్నారు.హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలని, టీచర్కు రెండు లక్షల రూపాయలు, హెల్పర్ కు లక్ష రూపాయలు జీతంలో చివరి నెలలోని సగం పెన్షన్ గా నిర్ణయించాలన్నారు.అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు.పిఎఫ్ ఈఎస్ఐ,గ్రాట్యూటి సౌకర్యం కల్పించాలని24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రెండో పిఆర్సి ప్రకారం ఐదు శాతం అయ్యార్ వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు గ్రాటిటి చెల్లించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజ్ కుమార్, వర్ధగాలన్న, అంగన్వాడి యూనియన్ నాయకులు కృష్ణవేణి, జ్యోతి ,మంజుల, అనురాధ ,నరసమ్మ పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు డుమ్మా



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి తహసిల్దార్ కేసి ప్రమీల తప్ప మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరు కాలేదు. రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు సక్రమంగా హాజరు కాకపోవడంతో ఫిర్యాదుదారులు జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎలాంటి దరఖాస్తులు రాలేదని తహసిల్దార్ కేసి ప్రమీల తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సంబంధించి ప్రజావానికి అధికారులు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా రావుల గిరిధర్ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన గిరిధర్ 2017 ఐపీఎస్ బ్యాచ్ గతంలో ఎస్పీ , డీఎస్పీ గురజాల, డీఎస్పీ భైంసా, ఏసిపి సుల్తాన్ బజార్, ఏసిపి గజ్వేల్, ఓస్డీగా, మహబూబాబాద్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ, డీసీపీ, ఎస్వోటీ రాచకొండ, ఈస్ట్ జోన్ డీసీపీ గా బాధ్యతలు నిర్వర్థించారు. ఈనెల 10వ తేదీన వెలువడిన రాష్ట్ర ప్రభుత్వ ఐపీఎస్ బదిలీ ఉత్తర్వుల మేరకు గిరిధర్ వనపర్తి ఎస్పీగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ %ొ% జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ, చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వారి భద్రత, రక్షణే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ, భరోసా కలిగే విధంగా పోలీసింగ్ ఉంటుందని ఎస్పీ అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా, చట్ట వ్యతిరేక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

## పగిలిన బీర్ సీసాలు రైతుకు గాయాలు





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన ఆశన్నకు పగిలిన బీరు సీసాలు గుచ్చుకొని తీవ్రంగా గాయపడ్డాడు. అధికంగా రక్తం కారుతూ ఆసుపత్రి లో చికిత్స కోసం వెళ్లిన సందర్భంగా తాగుబోతులు ఇలాంటి వ్యవహారాలు మానేయాలి అని సూచించారు.తాగి వ్యవసాయ పొలాల్లో సీసాలు పగులగొట్టి పడేస్తే రైతులకు గాయాలు కావడంతో పాటు ప్రాణాలకు ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీన పరచుకుంటాం !

**- విలేఖరులు మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు**

**- ప్రజా సమస్యలను వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురండి - జిల్లా కలెక్టర్ విజయేంద్రి బోయి**



**బాలానగర్, మేజర్ న్యూస్ :** భూకబ్జాలపై, గతంలో అన్యాక్రాంతమైన భూములపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్రమణాలకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీన పరచుకుంటామని జిల్లా కలెక్టర్ విజయేంద్రి బోయి స్పష్టం చేశారు. సోమవారం ఈ మేరకు ఆమె తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తు మాట్లాడారు. కొంతమంది ప్రభుత్వ భూములను భూ కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బాలానగర్ మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైన ఇతరత్రా ప్రజా సమస్యలు లాంటివి ఏవైనా విలేకరుల దృష్టికి వస్తే తమ దృష్టికి తేవాలని ఆమె సూచించారు. అలాగే పత్రికలో వచ్చిన కథనాలపై జిల్లా స్థాయిలో అధికారులు స్పందించి సంబంధిత శాఖల అధికారులకు చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు జారీ చేయాలని విలేకరులు సూచించగా ఆమె సానుకూలంగా స్పందించారు. పత్రికలలో వచ్చే వార్తలపై అధికారులు వెను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. మండలంలో ఏమైనా అవకతవకలు అన్యాక్రాంతమైన భూములు ఉంటే పత్రిక విలేకరులు తమ వార్తల రూపంలో అధికారుల దిష్టికీ తీసుకరావాలని అలాగే మండలంలో పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తాహసిల్దార్ ను కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ లిఖిత రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు అమలు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో 395 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఆయన అందించి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అధికారులు ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందిస్తున్నామన్నారు. మా ప్రభుత్వం ప్రజల పట్ల ఏనాడూ వివక్ష చూపదని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళా పక్షపాతి అని, మహిళల చేతిలో విద్యా వ్యవస్థ ఉంటే బలపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా విశ్వసిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అందుకే పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు పాఠశాల విద్యా కమిటీ లను, పాఠశాల మరమ్మతులు చేయడం కోసం మహిళా సంఘాలకు అప్పజెప్పారు అని ఆయన చెప్పారు. కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా 270 కోట్ల తో డ్రైనేజ్ , సిసి రోడ్ల కోసం శంకుస్థాపన చేశారు అని గుర్తు చేశారు. 37 కోట్ల తో పట్టణం లో. అత్యవసరమైన డ్రైనేజీ వ్యవస్థ పనులు చేయుటకు నిధులు మంజూరు జరిగాయని, మరో 40 కోట్ల పనులకు టెండర్లు పిలుస్తాం అని, 600 కోట్ల రూపాయల ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వానికి పంపించామని ఈ సంవత్సరమే సుమారు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి మన పట్టణంలో చేసుకొనే అవకాశం ఉంది అని ఆయన చెప్పారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్లకు, చైర్మన్ కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది అని వారి వార్డుల్లో వారే సమస్యలు పరిష్కారం చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, అందుకే బస్సుల్లో ఉచిత ప్రయాణం తో పాటుగా గృహ వినియోగదారుల 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరుతోనే వస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత కనీసం రెండు మూడు చెట్లైనా నాటాలని అని ఆయన పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ పట్టణం లో ఈ సంవత్సరం 50 వేల మొక్కలు నాటాలి అనే లక్ష్యం నిర్ణయం తీసుకొన్నాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, తాహసిల్దార్ గాన్సీరాం నాయక్ , టి పిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బి. సుధాకర్ రెడ్డి, ఫయాస్, టంకర కృష్ణయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి, పట్టణ కౌన్సిలర్లు, అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## టెక్నికల్ సర్టిఫికెట్స్ ధ్రువపత్రాలు పొందండి

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 2024 లో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్- లోయర్, హయ్యర్, టైలరింగ్- ఎంబ్రాయిడరీ లోయర్, హయ్యర్ ఉత్తీర్ణ పొందిన అభ్యర్థులు తమ హాల్టికెట్లను చూపించి ఒరిజినల్ ధ్రువపత్రాలను డీఈఓ కార్యాలయం నుండి పొందవచ్చని డిఈఓ ఎ. రవీందర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో మున్సిపల్ సిబ్బంది రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణంలోని డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని డాక్టర్ వంశీకృష్ణ సిబ్బందిని ఆదేశించారు సోమవారం అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో ఎదురయ్యే పరిస్థితులను ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులకు,ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తూ పట్టణంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పని చేయాలని అధికారులకు ఆదేశించారు. తాగునీరు, విద్యుత్తు సరఫరాలో అంతరాయం, రహదారులపై నీరు నిలవడం, రోడ్లపై గుంతలు, మ్యాన్‌హోళ్ల మరమ్మతులు, డ్రైనేజ్ పూడికతీత, ఇతరత్రా సమస్యలు ఉత్పన్నంకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు మరమ్మతు పనులు చేసిన అన్వర్ సేవా సంస్థ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని నారాయణ పేట వెళ్లే రహదారిలో గల మాణిక్యేశ్వరి మాత టెంపుల్ దగ్గర రోడ్డు గుంతలు పడ్డాయి దీంతో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయంపై ఆర్‌అండ్‌బి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. సోమవారం నాడు మాణిక్యేశ్వరి మాత దేవాలయం దగ్గర ఏర్పడిన గుంతలను అన్వర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఎస్ యు ఐ మరికల్ మండల నాయకులు ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి రోడ్డు ఏర్పడిన గుంతలను మొరం వేసి మరమ్మతు పనులు చేపట్టడం జరిగింది.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757